క్లుప్తంగా

ఘనంగా కుంకుమ పూజలు



పాతసూరారంలో పూజ చేస్తున్న భక్తులు

పాల్వంచరూరల్: శ్రీదేవీ శరన్నవరాత్రుల వేడుకలు గ్రామాల్లో ఘనంగా జరుగుతున్నాయి. పాతసూరారం గ్రామంలోని బొడ్రాయి సెంటర్‌లోవిజయ కనకదుర్గ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారి మండపంలో శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించారు.

కుల నిర్మూలనకు పాటుపడాలి

ఇల్లెందురూరల్: కుల నిర్మూలనకు అన్నివర్గాల ప్రజలు పాటుపడాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ నాయకులు శ్రీరాం కోటయ్య, జూకంటి గాంధీ అన్నారు. పోలారం గ్రామం ఎస్సీ కాలనీలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలన ద్వారానే దేశంలో కులాల నిర్మూలన జరుగుతుందన్నారు. 27న పోలారం ఎస్సీ కాలనీలో సహపంక్తి భోజనం ఏర్పాటు చేస్తున్నామని, ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, నాయిని రాజు హాజరవుతున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి గ్రామంలోని అన్నివర్గాల ప్రజలు హాజరు కావాలని కోరారు. మెడెం రాంబాబు, బండి నారాయణ, పులుసు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఆదివాసీల ధర్మయుద్ధ సభ

పాల్వంచరూరల్: ఎస్టీల జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని తలపెట్టిన ఆదివాసీల ధర్మయుద్ధ సభ ఈనెల 28న భద్రాచలంలో జరుగుతుందని ఈ సభకు ఆదివాసీలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆదివాసీ ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణదొర కోరారు. లక్ష్మీదేవిపల్లిలోని కుమురంభీం భవన్‌లో శుక్రవారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సోయం సత్యనారాయణ, చీమల సూర్యానారాయణ, శెట్టిపల్లి రజనీబాబు, పూనెం నాగేశ్వరరావు, ఆరెం ప్రశాంత్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, సూర్యం, నాగరాజు, దుర్గారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

టేకులపల్లి: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే ప్రధాన డిమాండ్‌తో ఆదివాసీ తొమ్మిది తెగల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో ఈనెల 28న తలపెట్టిన చలో భద్రాచలం ధర్మయుద్ధం కార్యక్రమానికి వేలాదిగా ఆదివాసీలు తరలిరావాలని రాష్ట్ర జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ, వైస్ చైర్మన్ కల్తి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు కొత్తగూడెం జిల్లా వాజేడు మండలం లోట్టి పిట్టల గ్రామంలో ప్రారంభమైన జోడో యాత్ర శుక్రవారం రాత్రి టేకులపల్లి మండలంలోకి ప్రవేశించింది. నాయకులు మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు వచ్చినా ధర్మయుద్ధం సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

28న 'చలో మహబూబాబాద్'



మాట్లాడుతున్న నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): మహబూబాబాద్‌లో ఈనెల 28న జరగనున్న లంబాడీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని గిరిజన ఉద్యోగ, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. చట్టబద్ధంగా ఉన్న లంబాడీల రిజర్వేషన్‌ను హరించేందుకు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. సమావేశంలో రాజేష్ నాయక్, రమేష్ నాయక్, లక్ష్మణ్, ప్రసాద్, జుంకీలాల్, గోబ్రియా, మంగీలాల్, హరియా, దేవీలాల్, హతీరాం, మోహన్, గాంధీ పాల్గొన్నారు.

రక్షణ చర్యలు పాటించండి..

టేకులపల్లి: సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాదావత్ వెంకన్న శుక్రవారం కోయగూడెం ఓపెన్‌కాస్టు స్థలాలను పరిశీలించారు. మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా, రోజు వారి లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. బొగ్గు రవాణాకు ఎటువంటి ఆటంకాలు రాకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలన్నారు. నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తయ్యేలా చూడాలని, ఉద్యోగులు రక్షణ చర్యలు పాటించాలని చెప్పారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల గురించి జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. కోయగూడెం మేనేజర్ శ్రీనివాస్, అడిషనల్ మేనేజర్ వి.బ్రహ్మం ఇతర అధికారులు పాల్గొన్నారు.

నిఘా కట్టుదిట్టం చేశాం..

- రాత్రుల్లో విస్తృతంగా పోలీస్ పెట్రోలింగ్
- గుర్తు తెలియని వ్యక్తుల సమాచారం ఇవ్వండి..
- 'సాక్షి' ఫోన్ ఇన్‌లో ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను

ఇల్లెందు: బతుకమ్మ, దసరా ఉత్సవాలు వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ నిఘా పెంచడమే కాక రాత్రివేళ పెట్రోలింగ్ విస్తృతంగా నిర్వహిస్తున్నామని ఇల్లెందు డీఎస్పీ ఎన్.చంద్రభాను తెలిపారు. స్థానికంగా గుర్తు తెలియని వ్యక్తులు తారసపడితే ప్రజలకు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించిన ఆయన.. ప్రజలు కూడా బాధ్యతగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. శుక్రవారం 'సాక్షి' ఆధ్వర్యాన నిర్వహించిన 'ఫోన్ ఇన్'లో పలువురి సందేహాలకు డీఎస్పీ సమాధానం ఇచ్చారు. అలాగే, చోరీల నియంత్రణకు ప్రజల చేయూత అవసరమని పేర్కొన్నారు. దసరా ఉత్సవాలు అందరికీ ఆనందాన్ని పంచాలే తప్ప విషాదంగా మారేలా ఉండొద్దని చెప్పారు. ఈమేరకు ప్రజల ప్రశ్నలకు డీఎస్పీ ఇచ్చిన సమాధానాలు ఇలా ఉన్నాయి.



'సాక్షి' ఫోన్ ఇన్‌లో మాట్లాడుతున్న డీఎస్పీ చంద్రభాను

ప్రశ్న: జమ్మి మైదానంలో పూజలకు తగు ప్రాధాన్యత ఇచ్చేలా చూడండి..
– సతీష్ ఖండేల్‌వాల్, ఇల్లెందు

డీఎస్పీ: జమ్మి ఏర్పాట్లు, పూజలు మున్సిపాలిటీ, భక్త మండలి ఆధ్వర్యాన జరుగుతాయి. అక్కడ ఏర్పాట్లపై సూచనలు చేయడంతో పాటు పాలపిట్ట ఏర్పాటుపై సమాలోచనలు జరుగుతున్నాయి.

ప్ర: రైల్వేస్టేషన్ వైపు పేకాటతో పాటు గంజాయి, మద్యం సేవనాన్ని అరికట్టండి.
– కె.హరిప్రసాద్, స్టేషన్ బస్తీ, ఇల్లెందు

డీఎస్పీ: ఇప్పుడే సీఐకు సమాచారం ఇచ్చి సీసీ కెమెరాలు చెక్ చేయిస్తాను. రైల్వేస్టేషన్ ఏరియాపై ప్రత్యేక నిఘా పెట్టి పేకాట ఆడుతూ, గంజాయి సేవించే వారిపై కేసులు నమోదు చేస్తాం.

ప్ర: కొత్త బస్టాండ్ నుంచి సత్యనారాయణపురం వరకు బెల్టు షాపులను నియంత్రించాలి.
– నరహరి చౌహాన్, ఇల్లెందులపాడు / ఫయిూం, ఆళ్లపల్లి

డీఎస్పీ: బెల్టు షాపులను పూర్తిస్థాయిలో నియంత్రిస్తాం. మిగతా షాప్‌లు కూడా రాత్రి 10తర్వాత మూసివేయిస్తాం. బస్టాండ్, మిషన్ స్కూల్, జీసీసీ, సత్యనారాయణపురం, ఇల్లెందులపాడులో పోలీస్ పెట్రోలింగ్ పెచుతాం.

ప్ర: ఇండియన్ పెట్రోల్ పంపు సమీపాన మా కాలనీలోకి పెట్రోలింగ్ వాహనం పంపించండి.
– మాలోతు లక్ష్మా, దివ్యాంగుల కాలనీ, టేకులపల్లి

డీఎస్పీ: ప్రతీరోజు ఒకసారి పెట్రోలింగ్ వాహనం వచ్చేలా చర్యలు తీసుకుంటాము. స్థానికులు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మంచిది.

ప్ర: గుండాలలో చోరీలు పెరిగాయి. గంజాయి తాగే వారితో ఇబ్బందిగా ఉంది.
– యాసారపు సురేష్, గుండాల

డీఎస్పీ: గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి. గంజాయి తాగేవారి నియంత్రణకు చర్యలు తీసుకుంటాం.

ప్ర: జనసంచారం ఉండే ప్రాంతంలో వేగంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవాలి.
– సాయి దీపక్ రెడ్డి, రైల్వేబ్రిడ్జీ వద్ద, ఇల్లెందు / సంతోష్, రామాలయం సెంటర్, గుండాల

డీఎస్పీ: లారీలు రాత్రి 10 కంటే ముందు వస్తే జరిమానా విధిస్తాం. వాహనాల వేగం నియంత్రణకు బ్లూకోర్ట్‌తో తనిఖీలు చేయిస్తాం.

ప్ర: ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోండి.
– రత్నకుమార్, సంపత్‌నగర్, టేకులపల్లి మండలం

డీఎస్పీ: అక్కడి పోలీసులకు సమాచారం ఇవ్వండి. ఇకపై నిత్యం వాహనాలు తనిఖీ చేయిస్తాం.

ప్ర: చెట్లు పెరగడంతో వేగంగా వచ్చే వాహనాలు కనిపించటం లేదు..
– డి.రాజు, తిలక్ నగర్, ఇల్లెందు

డీఎస్పీ: తిలక్‌నగర్‌లో రోడ్ల వెంట చెట్లు పెరిగాయి. పంచాయతీ ప్రత్యేక అధికారి, సెక్రటరీకి చెప్పి తొలగించేలా చూస్తాం.

ప్ర: చోరీల నియంత్రణకు నిఘా పెంచండి
– షేక్ సాబీర్ / శ్రీనివాస్, గుండాల

డీఎస్పీ: గుండాలలో గుర్తు తెలియని వ్యక్తులు చిరు వ్యాపారం పేరుతో వచ్చి చోరీలకు పాల్పడుతున్నట్లు గుర్తించాం. ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేడుతాం.

ప్ర: మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.
– పానుగంటి సతీష్, ఆళ్లపల్లి

డీఎస్పీ: గుండాల, ఆళ్లపల్లిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి బాధ్యులను గుర్తిస్తాం. వేగంతో జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తాం.

ప్ర: కరెంట్ ఆఫీస్ ఏరియాలో రాత్రి లైట్లు లేక గంజాయి, మద్యం సేవించే వారు పెరుగుతున్నారు.
– సుధాకర్, సుభాష్‌నగర్

డీఎస్పీ: ఆ ప్రాంతాలను గుర్తించి నిఘా ఏర్పాటు చేస్తాం. లైట్ల ఏర్పాటుకు గ్రామపంచాయతీకి సమాచారం అందిస్తాం.

ప్ర: సీతారామ టాకీస్ వైపు మద్యంబాబులు గొడవలకు దిగుతున్నారు.
– అబ్బూరి సునీల్, జగదాంబ సెంటర్, ఇల్లెందు

డీఎస్పీ: ఈరోజు నుంచి రాత్రి ఆ ప్రాంతానికి బ్లూకోర్ట్ వాహనం పంపిస్తాం. ఎవరైనా దొరికితే కఠిన చర్యలు తీసుకుంటాము.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండించండి..



మాట్లాడుతున్న మధు

ఇల్లెందు: అమెరికా అండతో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమం అత్యంత హేయమైన చర్య అని ఎన్డీ రాష్ట్ర నాయకుడు ఆవునూరి మధు ఆరోపించారు. శుక్రవారం ఇల్లెందు పెన్షనర్ భవన్‌లో ఎన్డీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. మాట్లాడుతూ ఆయిల్‌పై అమెరికా ఆధిపత్యం కోసం పాలస్తీనా ప్రజలపై సామ్రాజ్యవాద యుద్ధం కొనసాగిస్తోందన్నారు. పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు వేలాది మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతి కోరుకునే మానవులంతా దీనిని ఖండించాలని పిలుపునిచ్చారు. త్వరలో ఇల్లెందులో సంఘీభావ కమిటీని ఏర్పాటు చేసుకుని నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు గర్హనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఎండీ ఘనీ, బొప్పిశెట్టి సత్యనారాయణ, ఉడుత ఐలయ్య, ఆలేటి కిరణ్, మన్యం మోహన్‌రావు, బుర్ర వెంకన్న, కొక్కు సారంగపాణి, కొండపల్లి శ్రీనివాస్, తాళ్లూరి కృష్ణ, ఎట్టి ప్రశాంత్, హరీష్‌గౌడ్, వెంకట్రాం, భూక్యా బాలు, బి.శివ, బి.వెంకటేశ్వర్లు, ఏ రమేష్, ఏ.రాంబాబు, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టండి..

జూలూరుపాడు: కరివారిగూడెం గ్రామంలో తక్షణమే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్, మండల కార్యదర్శి యాసా నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామంలో సీపీఎం నాయకుల బృందం పర్యటించింది. పూడికతో నిండిన డ్రెయినేజీలు, వీధుల్లో అస్తవ్యస్తంగా ప్రవహిస్తున్న మురికినీటిని పరిశీలించారు. మాట్లాడుతూ నెలల తరబడి కరివారిగూడెంలో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో దోమలు, పురుగుల వ్యాప్తితో ప్రజలు అనారోగ్యం బారినపడుతున్నట్లు తెలిపారు. డ్రెయినేజీల్లో పేరుకపోయిన పూడిక తీయించాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ చర్యలు తీసుకోవాలన్నారు. పలు వీధుల్లో డ్రెయినేజీ మురుగు రోడ్లపై ప్రవహిస్తుండటంతో అధ్వానంగా ఉన్నట్లు చెప్పారు. అదేవిధంగా వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ధరావత్ రమేష్, వేణు, కృష్ణ, నరసింహారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కరివారిగూడెంలో రోడ్డును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కార్మికులపై నిర్లక్ష్యం గర్హనీయం

కొత్తగూడెంఅర్బన్: సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం సింగరేణిలో ప్రకటించిన లాభాల వాటాలో 36 వేల మంది కాంట్రాక్టు కార్మికులను మోసం చేసిందని, గతం కంటే రూ.500 పెంచి, చేతులు దులుపుకుందన్నారు. కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపడం లేదో సమాధానం చెప్పాలన్నారు. బోనస్ రూ.20 వేలు ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. బి.మధు, షేక్ షావలీ, మల్లెల రామనాథం, గూడెల్లి యాకయ్య, కరుణాకర్, భూక్యా రమేష్, పెద్ద బోయిన సతీష్, తాండ్ర విజయ్ పాల్గొన్నారు.

నేడు కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 15శాతం బోనస్ చెల్లించాలని ఈనెల 27న కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ఎదుట తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఇఫ్టూ రీజియన్ కార్యదర్శి ఎస్.సంజీవ్, జే.సీతారామయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ ఏరియాలలో నిర్వహించిన సమావేశాలలో మాట్లాడారు. మోత్కురి మల్లికార్జున్‌రావు, శంకర్, రాజేష్, నాగమ్మ పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

ఇల్లెందు: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు తప్పవని ఇల్లెందు సీఐ టి.సురేష్ హెచ్చరించారు. శుక్రవారం పలు ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. మాట్లాడుతూ పోలీస్‌శాఖ సభలు, సదస్సులు నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఏదైనా చట్ట విరుద్ధం అయితే అందుకు శిక్షలుంటాయన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో బెల్టు షాపుల యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రాత్రి 10 గంటల తర్వాత షాపులు మూసి వేయాలని చెప్పారు.

సెంట్రల్ లైటింగ్ వెలుగులు

సాక్షి ఎఫెక్ట్..

పాల్వంచరూరల్: బీసీఎం జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్‌ను ఎట్టకేలకు వెలిగించారు. పెద్దమ్మతల్లి ఆలయంలో ఈనెల 22నుంచి శ్రీదేవీశరన్నవరాత్రుల మహోత్సవాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారిపై రెండున్నరేళ్ల క్రితం ఏర్పాటు చేసినా సెంట్రల్ లైటింగ్ వెలగడం లేదు. దీంతో ఈనెల 17న అలంకారప్రాయంగా సెంట్రల్ లైటింగ్ అనే శీర్షికతో సాక్షి దినపత్రికలో పచురితమైన వార్తా కథనానికి కాంట్రాక్టర్ స్పందించారు. శుక్రవారం సెంట్రల్ లైటింగ్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో వెలుగుతున్నాయి.

మాటిచ్చాను.. నెరవేర్చాను



టేకులపల్లి ప్రభుత్వ కాలేజీలో మరమ్మతులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి: గత సంవత్సరం సెప్టెంబర్ 26న ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీని సందర్శించారు. కాలేజీలో నెలకొన్న సమస్యలు చూసి చలించి కాలేజీ బాధ్యత నాదే. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా మరమ్మతులు చేయిస్తానని ఆనాడు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ మేరకు మరమ్మతులకు రూ.కోటి మంజూరు చేయించి మాట నిలుపుకున్నారు. టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో తరగతి గదుల్లో, వరండాల్లో ఫ్లోర్ కుంగి టైల్స్ పగిలిపోయాయి. ప్రహరీ లేదు, గదుల్లో ఫ్యాన్లు, లైట్లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే స్పందించారు. శుక్రవారం కాలేజీలో మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం దాసుతండా పంచాయతీలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గాంధీ, ఏఈ నవీన్, ఎస్ఐ రాజేందర్, మండల అధ్యక్షుడు భూక్య దేవా, కోరం సురేందర్, ఇస్లావత్ రెడ్యానాయక్, ఈది గణేష్, పోశాలు, లక్కినేని సురేందర్‌రావు పాల్గొన్నారు.

పల్లెల సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

ఇల్లెందురూరల్: పల్లెల సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సుదిమళ్ల గ్రామపంచాయతీ జగదాంబగుంపు, పాతనర్సాపురం గ్రామం మీదుగా సుభాష్‌నగర్ వరకు, రాఘబోయినగూడెం పరిధిలో చెరువు అలుగు నుంచి బోటిగుంపు గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతీ పల్లెకు లింకు రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మెట్టెల కృష్ణ, చీమల నాగరత్నమ్మ, మోకాళ్ల వెంకటమ్మ, కల్తి పద్మ, పాయం స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలను సద్వినియోగం చేసుకోండి..



మాట్లాడుతున్న న్యాయవాది సునంద

ఇల్లెందురూరల్: చట్టాలపై సంపూర్ణ అవగాహనతో సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మహిళలు ఉన్నతి సాధించాలని కొత్తగూడెం కోర్టు న్యాయవాది సునంద అన్నారు. మండలంలోని సుభాష్‌నగర్‌లో పీఓడబ్ల్యూ శిక్షణ తరగతులు సంఘం జిల్లా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి అధ్యతన శుక్రవారం జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె ప్రసంగించారు. మహిళల కోసం రూపొందించబడిన చట్టాలపై అవగాహన లేక అనేక మంది మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో ఇప్పుడిప్పుడే మహిళలు వంటింటి నుంచి బయటకు వచ్చి అనేక రంగాలలో రాణిస్తుంటే పురుషాధిపత్యం వారిని వేధింపులకు గురిచేస్తోందని వాపోయారు. ఈ హింసల నుంచి బయటపడేందుకు న్యాయస్థానాలను సంప్రదించాలని సూచించారు. పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి అందె మంగ మాట్లాడుతూ.. మహిళల కోసం పోరాటాలు చేసి మహిళా సంఘాలు అనేక విజయాలు సాధించాయని గుర్తుచేశారు. భూమి, భుక్తి, దేశవిముక్తి కోసం జరిగిన పోరాటంలో మహిళల పాత్ర మరువలేనిదన్నారు. నాటి మహిళామణుల స్ఫూర్తితో సామాజికంగా, ఆర్థికంగా మహిళా హక్కుల పరిరక్షణకు మరోమారు ఉద్యమించాలని కోరారు. సమావేశంలో కల్తి సుభద్ర, కల్తి కోటమ్మ, చంద్రకళ, రాములమ్మ, సూర్యకాంతం, మనెమ్మ, రుక్మిణి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన జిల్లా కమిటీ నియాయకం

పాల్వంచ: స్థానిక నవభారత్‌లో శుక్రవారం జిల్లా సేవాలాల్ సేన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధరావత్ దినేష్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా భట్టు మంజుల, కార్యదర్శిగా కల్యాణ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు బానోతు హుస్సేన్ నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు. మాట్లాడుతూ లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతినేలా ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నారని, అసత్య ప్రచారాలు చేస్తూ, సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని, దీనిని అడ్డుకుంటామన్నారు. ఈనెల 28న మానుకోటలో లంబాడీల ఆత్మగౌరవ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రాములు నాయక్, భూక్యా బాబూలాల్, బాలకృష్ణ, భరత్ నాయక్, సైదులు, సత్యానారాయణ, వీరు, శ్రీకాంత్, శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రాలను అందిస్తున్న హుస్సేన్

పిల్లల భవిష్యత్‌కు సమయం కేటాయించండి..



పాల్వంచరూరల్: మాట్లాడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.శంకర్



టేకులపల్లి: పేరెంట్స్ మీటింగ్‌కు హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

పాల్వంచరూరల్: లక్ష్య సాధనలో టీచర్లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని, పిల్లల భవిష్యత్ కోసం కొంత సమయాన్ని కేటాయించాలని కళాశాల ప్రిన్సిపాల్ పసుపులేటి శంకర్ అన్నారు. బస్వతారక కాలనీ పంచాయతీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పేరెంట్స్ సమావేశం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మనం, మన పిల్లల భవిష్యత్‌ను మార్చే మహత్తర కార్యక్రమానికి ఇంటర్ బోర్డు డైరెక్టర్ శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పిల్లలు చెప్పే ఆలోచనలను తల్లిదండ్రులు వినాలన్నారు. పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకూడదని చెప్పారు. పిల్లలు ఏ సబ్జెక్ట్‌లో బలహీనంగా ఉన్నారో తెలుసుకునేందుకు తల్లిదండ్రులు ప్రతీనెల కళాశాలకు వచ్చి సంబంధిత అధ్యాపకులను కలవాలరన్నారు. అనంతరం గతేడాది ఇంటర్ ద్వితీయ సంవత్సరం టాపర్‌గా నిలిచిన మడకం ఉత్తేజ్‌కు నగదు బహుమతి అందజేశారు. ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, గోపాలకృష్ణ, పోచాలరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: ప్రభుత్వ జూనియర్ కాలేజీలు విద్యార్థుల భవిష్యత్‌కు పునాదులని తల్లిదండ్రులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ బి.సులోచనారాణి అన్నారు. ఈ మేరకు శుక్రవారం కాలేజీలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్ల చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి, బాబురావు, వేణుగోపాల్, శంకర్‌రావు, శ్రీనివాసరావు, యాకూబ్, వరలక్ష్మి, ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు, సాంబయ్య పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ ఆశయాలు సాధించుకుందాం..



సూపర్‌బజార్(కొత్తగూడెం): నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



ఇల్లెందు: చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను సమష్టి కృషితో సాధించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని స్థానిక శేషగిరి భవన్‌లో శుక్రవారం ఆమె చిత్రపటానికి జమలయ్య పూలమాల వేసి నివాళులర్పించి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి మురళి, భూక్య శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, రామకృష్ణ, ఎస్కే జలీల్, సోమయ్య, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు: తెలంగాణలో దొరల రాజ్యానికి వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన ధీరవనిత చాకలి ఐలమ్మను తెలంగాణ సమాజం ఎన్నటికీ మర్చిపోదని బీఆర్‌ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు దిండిగల రాజేందర్ కొనియాడారు. శుక్రవారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.రంగనాథ్, అబ్దుల్ నబీ, అజ్మీర భావ్‌సింగ్, జబ్బార్, మహేందర్, ఎర్రబెల్లి కృష్ణయ్య, వసంత్, లలిత్‌కుమార్, దేరంగుల పోషం, రాహుల్, రమేష్, కడకంచి వీరస్వామి, రవి బీఎస్ఆర్ గౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకుషావలీ డీఈ మురళీలు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బీఆర్‌ఎస్ కార్యాలయంలో..

జేకేలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిలివేరు సత్యనారాయణ, జేకే శ్రీనివాస్, ఖమ్మంపాటి రేణుక, దుంపటి కృష్ణ, పరుచూరి వెంకటేశ్వర్లు, లకావత్ దేవీలాల్ నాయక్, కడకంచి పద్మ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం బొమ్మనపల్లిలో రజక సంఘం మండల నాయకులు ఉప్పల వాసు ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్ గౌడ్, బుర్ర ధర్మయ్య, చిట్టి, నలమాసు నరేందర్, బుర్రి జగదీష్, బుర్రి వెంకటేష్, లకావత్ వంశీ, ఆకుల వెంకన్న, సురేష్, ప్రవీణ్, నవీన్, సందీప్, రాజేష్, పండు, పాపారావు, బండి రాకేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.